# LOS ANGELES కౌంటీ రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్

## నవంబర్ 2022 సాధారణ ఎలక్షన్ తరచుగా అడుగు ప్రశ్నలు

### ఓటరు రిజిస్ట్రేషన్

**నేను ఓటు వేయడానికి ఎలా రిజిస్టర్ చేసుకోగలను?**

- ఓటు వేయడానికి ఆన్‌లైన్‌లో **LAVOTE.GOV** వద్ద రిజిస్టర్ చేసుకోవడం సులభమైన పద్ధతి.
- ఓటరు రిజిస్ట్రేషన్ దరఖాస్తులు లైబ్రరీ, DMV కార్యాలయాలు, పోస్ట్ ఆఫీసులు మరియు Norwalkలోని రిజిస్ట్రార్ ప్రధాన కార్యాలయం వంటి చాలా ప్రభుత్వ భవనాలలో కూడా అందుబాటులో ఉంటాయి.
- ఈ ఎన్నికలకు మెయిల్ ద్వారా ఓటు బ్యాలెట్‌ను అందుకోవడానికి ఓటర్లు **అక్టోబర్ 24**లోపు ఓటు వేయడానికి రిజిస్టర్ చేసుకోవాలి.

**నేను నా రిజిస్ట్రేషన్ స్థితిని నేను ఎలా చెక్ చేయగలను?**

- ఓటర్లు తమ రిజిస్ట్రేషన్ స్థితి మరియు సమాచారాన్ని ఆన్‌లైన్‌లో **LAVOTE.GOV/VRSTATUS** వద్ద లేదా (800) 815-2666, ఎంపిక 2కి కాల్ చేసి చెక్ చేయవచ్చు.

**నేను గడువులోపు రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో విఫలమైనప్పటికీ నేను ఓటు వేయవచ్చా?**

- అవును. **అక్టోబర్ 24**లోపు రిజిస్ట్రేషన్ చేయడంలో విఫలమైనప్పటికీ అర్హతగల ఓటరు ఎవరైనా LA కౌంటీలోని ఏ ఓటుసెంటరులోనైనా షరతులతో కూడిన ఓటరు రిజిస్ట్రేషన్ (అదే రోజు నమోదు) ద్వారా స్వయంగా ఓటు వేయవచ్చు.

**నేను నా ఓటరు రిజిస్ట్రేషన్ సమాచారాన్ని ఎప్పుడు అప్‌డేట్ చేయాల్సిఉంటుంది?**

- ఓటరు ఇల్లు మారినట్లయితే, వారి పేరు మార్చినట్లయితే లేదా వారి రాజకీయ పార్టీ అఫిలియేషన్ని మార్చాలనుకుంటే, వారు LAVOTE.GOVలో వారి రిజిస్ట్రేషన్‌ను నవీకరించవచ్చు. కౌంటీ లేదా రాష్ట్రం నుండి బయటకు వెళ్లిన ఓటర్లు, మీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడానికి దయచేసి రిజిస్ట్రార్ కార్యాలయాన్ని (800) 201-8999 ఎంపిక 2 వద్ద సంప్రదించండి, లేదా క్యాన్సిల్ రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేయడానికి LAVOTE.GOVని సందర్శించండి.

---

### మెయిల్ ద్వారా ఓటు

**నేను నా మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటును ఎప్పుడు అందుకోగలను?**

- **అక్టోబర్ 6** నుండి రిజిస్టర్ చేసుకున్న ఓటర్లందరికీ మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటు మెయిల్ చేయబడుతుంది.

**నేను నా మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటును ఎలా ట్రాక్ చేయగలను?**

- ఓటర్లు california.ballottrax.net.లో **Where's My Ballot** (వేర్ ఈజ్ మై బ్యాలెట్)కు సబ్‌స్క్రైబ్ చేయడం ద్వారా తమ బ్యాలెట్‌ను ట్రాక్ చేయవచ్చు. ఇది మీ బ్యాలెట్ స్థితి గురించి టెక్స్ట్, ఇమెయిల్ లేదా వాయిస్ మెయిల్ ద్వారా ఆటోమేటిక్ నోటిఫికేషన్‌లను పంపే ఉచిత సబ్‌స్క్రిప్షన్.

**బ్యాలెట్ డ్రాప్ బాక్స్ స్థానాల జాబితాను నేను ఎక్కడ వెతకగలను?**

- ఆన్‌లైన్‌లో **LAVOTE.GOV** వద్ద.
- ఓటరు నివాసానికి సమీపంలో ఉన్న అనుకూలమైన బ్యాలెట్ డ్రాప్ బాక్స్ స్థానాల జాబితా మెయిల్ ద్వారా ఓటు ప్యాకెట్‌లో చేర్చబడింది.

**నేను వాపసు ఎన్వలప్‌పై ఎందుకు సంతకం చేయాలి?**

- ఓటరు అర్హతను నిర్ధారించడానికి రిజిస్ట్రేషన్ రికార్డులోని సంతకంతో వాపసు ఎన్వలప్‌పై సంతకాన్ని రిజిస్ట్రార్ పరిశీలిస్తారు.

**నేను వాపసు ఎన్వలప్‌పై నా పుట్టిన తేదీ లేదా వాపసు తేదీని వ్రాయాలా?**

- బ్యాలెట్ వాపసు చేసిన తేదీని వ్రాయండి. బదులుగా ఓటరు వారి పుట్టిన తేదీని వ్రాసినట్లయితే, బ్యాలెట్ ప్రాసెస్ చేయబడుతుంది మరియు ధృవీకరించబడిన తరువాత, అది లెక్కించబడుతుంది.

**నేను నా బ్యాలెట్‌ను ఎప్పుడు సబ్మిట్ చేయాలి?**

- ఓటర్లు తమ బ్యాలెట్‌ను అందుకున్న తరువాత, వీలైనంత త్వరగా వాపసు చేయవచ్చు.
- ఎలక్షన్ రోజు నాటికి అన్ని బ్యాలెట్‌లు పోస్ట్‌మార్క్ చేయబడాలి లేదా అధికారిక డ్రాప్ బాక్స్ లేదా ఓట్ సెంటర్‌కి తిరిగి ఇవ్వాలి.
- ఎన్నికల రోజు నాటికి పోస్ట్‌మార్క్ చేయబడాలి మరియు ఎన్నికల రోజు తరువాత 7 రోజులలోపు అందిన బ్యాలెట్లను మా కార్యాలయం అంగీకరిస్తుంది.

# LOS ANGELES కౌంటీ రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్

## నవంబర్ 2022 సాధారణ ఎలక్షన్ తరచుగా అడుగు ప్రశ్నలు

### మెయిల్ ద్వారా ఓటు

**నేను బ్యాలెట్‌ను అందుకోకపోతే లేదా అది పాడైపోతే ఏమి చేయాలి?**

- ఓటర్లు **LAVOTE.GOV/REPLACEBALLOT**లో రీప్లేస్‌మెంట్ బ్యాలెట్‌ను అభ్యర్థించవచ్చు. రీప్లేస్‌మెంట్ కోసం అభ్యర్థించడానికి చివరి రోజు **నవంబర్ 1**.
- (800) 815-2666, ఎంపిక 2కు ఫోన్ చేయడం ద్వారా, లేదా మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ మరియు అడ్రసుతో votebymail@rrcc.lacounty.govకు ఇమెయిల్ చేయండి.

**నేను వేరే భాషలో మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటును ఎలా అభ్యర్థించగలను?**

- శాంపిల్ బ్యాలెట్ బుక్‌లెట్ వెనుక భాషా అభ్యర్థన ఫారంను పూరించండి మరియు వాపసు చేయండి.
- రిజిస్ట్రార్ బహుభాషా సేవల విభాగానికి (800) 815-2666, ఎంపిక 3 వద్ద ఫోను చేయండి.
- అందుబాటులో ఉన్న భాషలు: అర్మేనియన్, చైనీస్, ఖమర్, ఫార్సీ, కొరియన్, స్పానిష్, తగలోగ్, వియత్నామీస్, హిందీ, జపనీస్, థాయ్, రష్యన్, బర్మీస్, తెలుగు, గుజరాతీ, ఇండోనేషియన్, మంగోలియన్ మరియు బెంగాలీ.

---

### ఇన్-పర్సన్ (స్వయంగా) ఓటింగ్

**నేను ఇన్ పర్సన్ (స్వయంగా) ఓటు వేయవచ్చా?**

- అవును. ఓటర్లు **అక్టోబర్ 29** నుండి ఏదైనా ఓటు సెంటరులో ఇన్ పర్సన్ (స్వయంగా) ఓటు వేసే అవకాశం ఉంటుంది.
- ఓటు సెంటర్లు ప్రతిరోజూ ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటల వరకు మరియు ఎన్నికల రోజున ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయి.

**నేను ఓటు సెంటరును ఎలా వెతకగలను?**

- ఓటు కేంద్రం యాప్‌ను చూడడానికి **LOCATOR.LAVOTE.GOV**ని సందర్శించండి లేదా (800) 815-2666, ఎంపిక 1కి కాల్ చేయండి.
- ఈ యాప్ LA కౌంటీలోని అన్ని ఓటు సెంటరు లొకేషన్లను మరియు అంచనా వేయబడిన నిరీక్షణ సమయాలను చూపిస్తుంది.
- రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఓటరుకు వారి ఇంటికి సమీపంలోని ఓటు సెంటర్ స్థానాల జాబితాతోకూడిన ప్రత్యేక మెయిలర్‌ను అక్టోబర్ నెల మధ్యలో మెయిల్ చేయబడుతుంది.

**నేను ఇన్ పర్సన్ (స్వయంగా) ఎప్పుడు ఓటు వేయగలను?**

- ఓటర్లు **అక్టోబర్ 29** నుండి ఏ ఓటు సెంటరునైనా సందర్శించవచ్చు.
- ముందస్తు ఓటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి మరియు ముందుగానే ఓటు వేయండి.

**మీరు COVID-19 నుండి ఓటు సెంటర్లను ఎలా సురక్షితంగా ఉంచుతున్నారు?**

- అన్ని ఓటు సెంటర్లు ప్రస్తుత ప్రజారోగ్య మరియు భద్రతా మార్గదర్శకాలను అనుసరిస్తాయి.
- ఎన్నికల కార్యకర్తలు ముఖానికి మాస్క్ ధరిస్తారు మరియు క్రమ పద్ధతిలో ఉపరితలాలను తుడిచివేస్తారు.
- ఓటర్లు ముఖానికి మాస్క్ ధరించాలని గట్టిగా సిఫార్సు చేయబడింది.

**నేను ఓటు సెంటర్లో ఓటు వేయడానికి ఐడెంటిఫికేషన్ చూపించాలా?**

- California చట్టం ప్రకారం రిజిస్టర్డ్ ఓటర్లు ఓటు వేసేటప్పుడు ఐడెంటిఫికేషన్ చూపించాల్సిన అవసరం లేదు.
- అయితే, ఓటరు మొదటిసారి రిజిస్టర్ చేసుకున్నట్లైతే, వారు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ ఫోటో IDని లేదా సోషల్ సెక్యూరిటీ నంబర్‌లోని చివరి నాలుగు అంకెలను అందించాలి.